క్లుప్తంగా

మే 7న పైడిమాంబ కళానికేతన్ వార్షికోత్సవం

విజయనగరం టౌన్: పైడిమాంబ కళానికేతన్ ఆధ్యాత్మిక సేవా సంఘం 26వ వార్షికోత్సవాన్ని మే 7న స్థానిక గురజాడ కళాభారతిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.సూర్యపాత్రో తెలిపారు. ఆదివారం స్థానిక లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ జక్కు రామకృష్ణ, డాక్టర్ స్వప్నహైందవి, పీవీఎవీఎస్.భానురాజా, గెద్ద వరప్రసాద్, నారాయణమూర్తి, తాడిరాజు, కొమ్ము కనకారావు, సామవేదుల గీతారాణి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో మజ్జిగ చలివేంద్రం

విజయనగరం టౌన్: ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు గాను రైల్వేస్టేషన్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ మురళీకృష్ణ, కమర్షియల్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సేవలందించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు రవి, నీతు విజ్వానీ తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

భోగాపురం: మండలంలోని కవులవాడ గ్రామంలో ఎరుసు రాము వద్ద మద్యం బాటిళ్లు పట్టుబడడంతో ఆదివారం అరెస్ట్ చేసినట్లు సీఐ రవికుమార్ తెలిపారు. పాన్‌షాపులో మద్యం విక్రయిస్తున్నాడన్న ముందస్తు సమాచారంతో దాడి చేసి అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం రేపు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సీతారామునిపేట రూరల్ ఫీడర్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడుతుందని ఆ శాఖ డీఈ పూడి హరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతారామునిపేట, గొర్లిపేట, కొత్తపేట, దీపిల్లిపేట, టొంపలపేట, జగ్గరాజుపేట, దన్నానపేట, కోరాడపేట, కుదిపి, జగ్గరాజుపేట, నీలంరాజుపేట, ఏటీ అగ్రహారం, నెలివాడ, రామతీర్థం గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఆయా గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

కనక మహాలక్ష్మికి పంచామృతాభిషేకాలు



అమ్మవారికి పంచామృత క్షీరాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారికి పంచామృత క్షీరాభిషేకాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

గుర్ల: మండలంలోని కెల్లలో అభయ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఆదివారం ఘనంగా చేపట్టారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ సూర్యనారాయణ రాజు , స్థానిక నేతలు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

ఉచిత మెగా వైద్యశిబిరం రేపు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

విజయనగరం టౌన్: నగరంలోని ఎన్‌సీఎస్ థియేటర్ వెనుక ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు విశ్వ కళాపరిషత్ సంస్థ ప్రతినిధి, ధార్మికవేత్త పెంటపాటి ముత్యాలు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆలయ ఆవరణలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రముఖ జ్యోతిష్య పండితుడు వెంకట వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు పెంటపాటి కామరాజు మాట్లాడుతూ.. ప్రముఖ వైద్యులు ఎం. ప్రవీణ్‌కుమార్, ఎ. వివేక్, తదితరులు రోగులను పరీక్షిస్తారన్నారు. కార్యక్రమంలో ముళ్లపూడి సుభద్రాదేవి, ఖాసాపు వెంకటరమణ, శ్రీనివాస్ పుష్పగిరి ఆస్పత్రి ప్రతినిధి భీమశంకర్, తదితరులు పాల్గొన్నారు.

బాబు అధికారంలోకి వస్తే కరువే..



భోగాపురం: లింగాలవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నెక్కల నాయుడుబాబు, తదితరులు

- వైఎస్సార్‌సీపీతోనే అందరికీ న్యాయం
- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరువు తప్పదని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నెల్లిమర్ల నియోజకవర్గ పరిశీలికులు నెక్కల నాయుడుబాబు, జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు అన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని లింగాలవలస, మరడపాలెం (ఆర్‌అండ్‌ఆర్ కాలనీ), చెరుకుపల్లి, రాజాపులోవ, గుడివాడ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే, తదితరులకు పూలమాలలు వేసి, హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, తదితరులు మాట్లాడుతూ, మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో జతకట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. చంద్రబాబు మోసాలను తెలుసుకున్న ప్రజలు 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలిచారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కరోనా మహమ్మారితో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా, పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రజల ఇంటి ముంగిటకే అన్ని సేవలు తీసుకొచ్చారని తెలిపారు. గత టీడీపీ పాలనకు ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడా గమనించి ఓటు వేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని, పేద ప్రజలకు న్యాయం జరగదన్నారు. ప్రజల కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి 330 సార్లు బటన్ నొక్కారని.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు రెండు సార్లు బటన్ నొక్కాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పడాల భానుప్రకాష్, ఉప్పాడ శివారెడ్డి, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, ప్రభాకరరెడ్డి, కొండపు కొత్తయ్యరెడ్డి, కిలారి వెంకటరమణ, దాట్ల శ్రీనురాజు, దాసరి చంద్రశేఖర్, రిక్కా అప్పలనరసయ్య, బోని అప్పలనాయుడు, కర్రోతు వెంకటరమణ, పూడిక నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.



బడుకొండపేటలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

వైఎస్సార్‌సీపీతో పారదర్శక పాలన

- కోలగట్ల వీరభద్రస్వామి



నగరంలోని 33వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: పారదర్శక పాలన కోసం వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 33వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేయర్ విజయలక్ష్మి, కోలగట్ల కుమార్తె, అల్లుడు డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగాభిషేక్, తదితరులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిశారు. కోలగట్ల వీరభద్రస్వామి రాకను పురస్కరించుకుని స్థానికులు పూమాలలు, హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ.. అభివృద్ధే ధ్యేయంగా ఐదేళ్లుగా కోలగట్ల వీరభద్రస్వామి నగరానికి చేస్తున్న సేవలను ప్రజలు మరువరాదన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యంగా ఉన్న నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కోలగట్లకే దక్కుతుందన్నారు. ఇంటింటికి వెళ్తుంటే ప్రజాస్పందన అనూహ్యంగా లభిస్తోందని చెప్పారు. మరోసారి కోలగట్లను గెలిపించితే విజయనగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానిక కార్పొరేటర్ జీవీ రంగారావు మాట్లాడుతూ.. తమ డివిజన్‌లో ఎన్నడూ లేనివిధంగా కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తే స్థానికంగా కోలగట్ల వీరభద్రస్వామి అభివృద్ధి దిశగా పాలన సాగించారన్నారు. రానున్న ఎన్నికలలో పార్లమెంట్ సభ్యుడిగా బెల్లాన చంద్రశేఖర్‌ను, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో గెలిపించాలి

విజయనగరం రూరల్: వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజయనగరం ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. మండలంలోని బడుకొండపేట, చెల్లూరు, సారిక, గొల్లలపేట గ్రామాల్లో ఆదివారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో మంచి జరిగిందని భావిస్తేనే ఓట్లు వేయాలని కోరారు. అవినీతి, లంచగొండితనం లేకుండా 58 నెలలు పారదర్శకంగా పాలన సాగిందన్నారు. గ్రామాల్లో సచివాలయ భవనాలు, వెల్‌నెస్ సెంటర్లు, రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. పార్టీ నాయకులు ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ, తమ గ్రామాలను అభివద్ధి చేసిన ఘనత కోలగట్లదేనని అన్నారు. కార్యక్రమాలలో పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథరావు, సారిక సత్యనారాయణ, బూర రామునాయుడు, బోద అప్పలకష్ణ, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు

నెల్లిమర్ల రూరల్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు పిలుపునిచ్చారు. మండలంలోని ఆయన స్వగ్రామమైన మొయిదలో నాయకులు, కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాల ద్వారా గ్రామస్తులకు లబ్ధి చేకూర్చామన్నారు. సంక్షేమ పథకాలను ఏ విధంగా అందించామో...అభివృద్ధి కార్యక్రమాలను కూడా అదే స్థాయిలో చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడుకు, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్‌బాబు, సర్పంచ్ ఆట్టాడ కృష్ణ, నాయకులు కనకారావు, లక్ష్మణరావు, యువత పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక ప్రసంగం



ఆధ్యాత్మిక ప్రవచనం అందజేస్తున్న జ్ఞానేశ్వర్

విజయనగరం టౌన్: పట్టణంలోని రింగురోడ్డులో ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకంలో భాగంగా పాడుగు జ్ఞానేశ్వర్ కల్యాణ్ ఆదివారం సాయంత్రం ప్రవచించిన రామాయణ అనుగ్రహ భాషణం భక్తులను అలరించింది. ఈ నెల 30 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు ప్రవచనం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు.

భక్తిశ్రద్ధలతో మరిడమ్మ జాతర



అమ్మవారి చెట్టు దర్శించుకుంటున్న భక్తులు

విజయనగరం టౌన్: నగరంలోని పాత బస్టాండ్ వద్దనున్న అద్దేపల్లివారి వీధిలో కొలువైన మరిడమ్మ జాతర మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. కాలనీవాసులు, పెద్దలు, మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేప, రావిచెట్ల వద్ద మహిళలు దీపారాధనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తో పేదలందరికీ మేలు



డెంకాడ: అమకాంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న జోన్-2 ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, ఎంపీపీ వాసుదేవరావు, వైస్ ఎంపీపీ తమ్మునాయుడు, తదితరులు

- వైఎస్సార్‌సీపీ నాయకుడు బడ్డుకొండ మణిదీప్

డెంకాడ: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో పేదలందరికీ సంక్షేమ పథకాల ద్వారా మేలు జరిగిందని జోన్-2 ఐటీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్ అన్నారు. వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరుతూ మండలంలోని అమకాం, చిట్టిగుంకలాం, దిబ్బగుడ్డి, బెల్లాం, రఘుమండ గ్రామాల్లో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్న ఆకాంక్షతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. దీనిలో భాగంగా ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్‌ను వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థతో ప్రభు త్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చారన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడు, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ ప్రజలకు చేసిన మేలును గుర్తుంచుకుని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రఘుమండ సర్పంచ్ గూడేల విష్ణు, వైఎస్సార్‌సీపీ నాయకులు బలసా అప్పారావు, రాంపిల్లి లోకేష్, బలసా కోటి, దిండి కోటి, దుర్గాసి ఆనంద్, భీమునాయుడు, దిండి ధర్మ, దిండి నారాయణరావు, పిళ్లా నానాజీ, సత్యారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ప్రజా తీర్పు..

విజయనగరం: రానున్న ఎన్నికల్లో ప్రజా తీర్పు వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉంటుందని డిప్యూటీ మేయర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కోలగట్ల శ్రావణి అన్నారు. విజయనగరం శాసనసభ నియోజకవర్గ నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోలగట్ల వీరభద్రస్వామికి మద్దతుగా నగరంలోని 40వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. ఆమె రాకను పురస్కరించుకుని స్థానిక మహిళలు హారతులిచ్చి విజయ తిలకాలు దిద్ది స్వాగతం పలికారు. అనంతరం కోలగట్ల శ్రావణి, స్థానిక కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి మాట్లాడుతూ.. అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత వీరభద్రస్వామిని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటికే అందిస్తుండడంతో ప్రజలు జగనన్నకు మద్దతు తెలియజేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



40వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, తదితరులు

నిరుపేదలకు సొంతగూడు

- నెరవేరిన ఏళ్లనాటి కల
- నెల్లిమర్ల నియోజకవర్గంలో 10,848 గృహాలు మంజూరు
- ఇప్పటికే సుమారు 6 వేల గృహాలు పూర్తి
- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పక్కా గృహాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



పూసపాటిరేగ పిట్టపేట జగనన్న కాలనీలో పూర్తయిన గృహాలు

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల పరిస్థితి..

మండలం	మంజూరైన గృహాలు	వివిధ దశలలో ఉన్న నిర్మాణాలు	పూర్తయిన నిర్మాణాలు
భోగాపురం	2,393	1,456	937
డెంకాడ	2,854	1,840	1,014
పూసపాటిరేగ	3,017	1,485	1,532
నెల్లిమర్ల	1,730	351	1,379
నగరపంచాయతీ	854	210	644

పూసపాటిరేగ: ప్రతి నిరుపేదకూ సొంత గూడు ఉండాలన్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఉద్దేశం. గతంలో ఎంతోమంది పాలకులు వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అభాగ్యులు సొంత గూడుకు నోచుకోలేకపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి, ఉన్న గ్రామంలోనే స్థలాలు మంజూరు చేయించింది. ప్రభుత్వ స్థలం లేని చోట ప్రైవేట్ వ్యక్తుల స్థలాలు కొనుగోలు చేసి మరీ జగనన్న కాలనీలో పేరిట గ్రామాలు నిర్మించారు. ఇంటి స్థలం మంజూరు చేయడమే కాకుండా ఇంటి నిర్మాణానికి 1.80 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా చేశారు. ప్రస్తుతం జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. నిరుపేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇళ్ల బిల్లులను వెంట వెంటనే చెల్లించేలా ఏర్పాట్లు చేశారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణశాఖ ద్వారా ఇళ్లు నిర్మించుకోవాలంటే జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సిన పరిస్థితి. ఇల్లు మంజూరైన తర్వాత సకాలంలో బిల్లులు మంజూరు కాక ఎంతోమంది ఇబ్బంది పడ్డారు. సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత బిల్లుల మంజూరులో పారదర్శకత తీసుకురావడంతో ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. నెల్లిమర్ల నియోజకవర్గంలో పేదల గృహాలకు ఇప్పటివరకు రూ. 150 కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చించింది. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో 10,848 గృహాలు మంజూరు కాగా ఇందులో సుమారు ఆరు వేల వరకు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయి. భోగాపురం మండలంలో 2393 గృహాలు మంజూరు కాగా వాటిలో 1456 గృహాలు పూర్తయ్యాయి. అలాగే డెంకాడ మండలంలో 2854 గృహాలు మంజూరు కాగా 1840.. పూసపాటిరేగలో 3017 గృహాలకు గాను 1485.. నెల్లిమర్ల మండలంలో 1730 గృహాలకు గాను 351.. నెల్లిమర్ల నగర పంచాయతీలో 854 గృహాలకు గాను 210 ఇళ్లు పూర్తయ్యాయి.



కొండగుడ్డి సమీపంలో జగనన్న కాలనీలో ఇళ్లు

సొంతింటి కల నెరవేర్చారు..

ఎంతో కాలంగా ఇల్లు లేక ఇబ్బంది పడ్డాం. గత ప్రభుత్వంలో ఇంటికి దరఖాస్తు చేసినప్పటికీ మంజూరు కాలేదు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత స్థలాలు కొనుగోలు చేసి మరీ గృహాలు మంజూరు చేశారు. ఇంటి నిర్మాణానికి బిల్లులు సకాలంలో మంజూరు చేయించారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో నిరుపేదలందరికీ న్యాయం జరిగింది.

– తల్తిరి రోజా, పిట్టపేట, పూసపాటిరేగ

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న బడ్డుకొండ మణిదీప్, వాసుదేవరావు, తమ్మునాయుడు, తదితరులు

డెంకాడ: మండలంలోని రఘుమండ గ్రామంలో జనసేన, టీడీపీకి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. గూడేల కొండలరావు, పిళ్లా శ్రీనివాసరావు, రాజగిరి సూరిబాబు, పిళ్లా వెంకన్న, మహేష్ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జోన్-2 ఐటీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు తదితరులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గూడేల విష్ణు, ఎర్ర శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పిళ్లా సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

మోసగాడు ఎవరో ప్రజలకు తెలుసు



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కంటుభుక్త తవిటరాజు, తదితరులు

- సొంత కుటుంబ సభ్యులను మోసం చేసిన ఘనత కాళ్ల గౌరీశంకర్‌ది
- నాగవంశం సంక్షేమ సంఘం ప్రతినిధులు

విజయనగరం: రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామితో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులపై నైతిక విలువల్లేని కాళ్ల గౌరీశంకర్ తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని నాగవంశం సంక్షేమ సంఘ ప్రతినిధులు అన్నారు. ఆదివారం స్థానిక నాగవంశం సంక్షేమ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నాగవంశం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు మాట్లాడుతూ... నాగవంశం సంఘానికి గాని, నాగవంశీయులకు గాని కాళ్ల గౌరీశంకర్ పైసా సహాయం చేయలేదన్నారు. సంఘ భవనాన్ని తన గుప్పెట్లో ఉంచుకుని అనైతికంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తి కోలగట్ల వీరభద్రస్వామి లాంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు చేయడం అర్థరహితమన్నారు. ఇకనైనా గౌరీశంకర్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు మాట్లాడుతూ.. నిరాధారమైన ఆరోపణలు చేయడం కాళ్ల గౌరీశంకర్‌కు తగదన్నారు. కుటుంబ సభ్యులను కూడా మోసం చేసి ఆస్తులు కాజేసిన చరిత్ర గౌరీశంకర్‌దేనని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్ కనకల నాగవల్లి, అవనాపు రాజు, జయరాం, బేరు సత్యనారాయణ, కనకల గిరి, ఎర్నింటి రాము, కాళ్ల సూరిబాబు, పల్లా నారాయణరావు, కంటుభక్త పాపారావు, తదితరులు పాల్గొన్నారు.